నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023

VIKARABAD

## పండుగలా ప్రారంభోత్సవాలు

జిల్లాలో గత10 రోజుల్లోనే రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వికారాబాద్ మున్సిపాలిటీలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఒకేరోజు రూ.173 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఇందులో రూ.96 కోట్ల ఆర్వోబీ, గిరిజన భవన్, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం, రూ.60 కోట్లతో రోడ్ల అభివృద్ధి తదితర పనులున్నాయి. కొడంగల్, తాండూరు నియోజకవర్గాల్లో వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రి మహేందర్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి రూ.220 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.



# నిత్యం ప్రజల్లోనే..

### శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీ బిజీ



వికారాబాద్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్ (ఫైల్)

8

**మరోసారి గెలుపే లక్ష్యంగా** బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనుల ప్రారంభోత్సవాలతో ఎమ్మెల్యే అభ్యర్థులు నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నారు. మంత్రి సబితారెడ్డితోపాటు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు వరుసబెట్టి ఉమ్మడి జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రగతి నివేదన సభలు నిర్వహిస్తూ పదేండ్లుగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూనే.. కాంగ్రెస్, బీజేపీల అసలు స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నారు. అంతేకాకుండా ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు ఊపందుకున్నాయి. సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్షితులై ఇతర పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఒక పక్క ఊరూరా అభివృద్ధి, సంక్షేమ జాతర, మరోవైపు భారీ చేరికలతో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా అవతరిస్తున్నది. ఇవన్నీ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నింపుతుండగా.. బీజేపీ, కాంగ్రెస్ నేతల్లో మాత్రం గుబులు పుట్టిస్తున్నాయి.

-వికారాబాద్, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ)



కందుకూరులో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి(ఫైల్)

8

# అన్నివర్గాల అభ్యున్నతికి కృషి

- సంక్షేమం,అభివృద్ధిలో ఆదర్శంగా తెలంగాణ..
- 'మనఊరు-మన బడి'తో పాఠశాలలు బలోపేతం
- బతుకమ్మ సారెతో మహిళలకు దసరా కానుక
- భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- కొడంగల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

**తెలంగాణ ప్రభుత్వం** అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని సమాచార, పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖల మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి కొడంగల్ పట్టణంలో రూ.కోటి నిధులతో షాదీఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే యువతకు క్రీడా కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సకల జనులు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల పండుగలకు ఏటా కానుకలు అందిస్తున్నదన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్నదన్నారు. యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించే దిశగా ఊరూరా క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందన్నారు.

- కొడంగల్, అక్టోబర్ 7



మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి



కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

# తెలంగాణ పోలీస్ నంబర్‌వన్

- దేశంలో ఉన్న సీసీ కెమెరాల్లో 64 శాతం కెమెరాలు తెలంగాణలోనే..
- హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ
- కడ్తాల్‌లో నూతన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభం
- పాల్గొన్న ఎంపీ రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, డీజీపీ అంజనీకుమార్. సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

7